క్లుప్తంగా

అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలి

యాదగిరిగుట్ట: అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సెంట్రల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ షేక్ ముస్తాఫా అన్నారు. యాదగిరిగుట్ట సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం మహిళా సహకార సంక్షేమ సంఘాలకు, పౌరులకు సమగ్ర నిజాయితీ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ జీఎస్ దుర్వే, ఆర్.శ్రీరామకృష్ణారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ జి. రాజేందర్, సెంట్రల్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు వినతి



వినతిపత్రం ఇస్తున్న వెంకటేశ్వర్లు

మోత్కూరు : మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘానికి రూ.1.50 కోట్ల రుణం మంజూరు చేయాలని కోరుతూ మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఇప్పటి వరకు సంఘంలో పంట రుణాలు మాఫీ అయిన వారిలో 223 మందికి రూ.1.96 కోట్ల 24 వేలు పంపిణీ చేసినట్లు .. 108 మంది కొత్త సభ్యులకు రూ.88 లక్షల 49 వేల రుణాలు పంపిణీ చేయాల్సి ఉందని తెలిపారు.

ఇసుక తరలిస్తున్న ట్రాలీ ఆటో పట్టివేత

ఆలేరు రూరల్ : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాలీ ఆటోను పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్‌ఐ రజినీకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆలేరు మండలంలోని కొలనుపాక వాగులోనుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గురువారం మధ్యాహ్నం సమయంలో ప్రవీణ్ అనే వ్యక్తి తన ట్రాలీ ఆటోలో ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ట్రాలీ ఆటోను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

నీరా కేంద్రం సందర్శన



గీత కార్మికులతో మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారి సైదులు

భువనగిరి క్రైమ్ : మండలంలోని నందనం గ్రామంలోగల నీరా కేంద్రాన్ని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులతో మాట్లాడారు. తాటి చెట్టు ఎక్కేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మట్టా బాల్‌రాజ్ గౌడ్, నాగెల్లి రమేష్ గౌడ్, మట్ట సత్తయ్య, సుర్వి అంజయ్య, సుర్వి కాటంరాజు, నారగోని అశోక్ గౌడ్, దానయ్య గౌడ్, నారగోని వెంకటేష్ గౌడ్, దంతూరి స్వామి, మైసయ్య గౌడ్, రాందాస్ గౌడ్, సత్తయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

చౌటుప్పల్ రూరల్:మండలంలోని దేవలమ్మ నాగారంలో గ్రామ మాజీ సర్పంచ్ బూడిద లక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు గురువారం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బూడిద యుగంధర్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, డాక్టర్ నరేందర్‌రెడ్డి, డాక్టర్ స్వామి,అనిల్‌కుమార్, శశిధర్‌రెడ్డి, డాక్టర్ ఐలయ్య,మహదేవ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి దివీస్ కృషి



శంకుస్థాపన చేస్తున్న పెండ్యాల సుధాకర్

చౌటుప్పల్ రూరల్: గ్రామాల అభివృద్ధికి దివీస్ పరిశ్రమ కృషి చేస్తుందని ఆ పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ అన్నారు. మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.పాండు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ముద్దం సుమిత్రసత్తయ్య, సుర్వి మల్లేష్, దివీస్ ఏజీఎం ప్రకాష్, నర్సయ్య, కుమార్,శివప్రసాద్ పాల్గొన్నారు.

వివాదాస్పద భూమి రిజిస్ట్రేషన్ రద్దు

మోటకొండూర్: మండలంలోని సికిందర్‌నగర్‌లో ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన నాలుగు ఎకరాల భూమిని స్థానికేతరులకు పట్టా చేయడంతో ఆ భూమి వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు విచారణ చేసిన అధికారులు గురువారం ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేశారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విరిగిపడితే అంతే సంగతులు!

- హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారికి ఇరువైపులాఎండిపోయిన భారీ వృక్షాలు
- తరుచూ విరిగిపడుతున్న ఎండిన చెట్టు కొమ్మలు
- భయాందోళనలో ప్రయాణికులు

ఆలేరురూరల్ : మండలంలోని హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారి వెంట ఉన్న భారీ వృక్షాలు ఎండి ప్రమాదకరంగా మారాయి. కొన్నేండ్ల క్రితం రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు వృక్షాలుగా మారి ఏండ్ల తరబడి ప్రజలకు నీడనిచ్చాయి. కాలక్రమేణా ఆ వృక్షాలు ఎండిపోయి మానులుగా మారాయి. ఎండిన చెట్ల కొమ్మలు గాలిదుమ్ములకు విరిగి రహదారిపై పడుతుండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎండిన వృక్షాలను సంబంధిత శాఖ అధికారులు తొలగించాల్సినప్పటికీ పట్టించుకోకపోవడంతో రహదారిపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది.

విరిగిపడుతున్న కొమ్మలు

ఆలేరు పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న భారీ వృక్షం ఎండిపోయింది. ఈ ఎండిన చెట్టు రహదారికి సమీపంలో ఉండడంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. కొలనుపాక రోడ్డులో ఎండిపోయిన చెట్ల నుంచి నిత్యం కొమ్మలు విరిగిపడుతున్నాయి. ఈ కొమ్మలు సమీపంలో ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలపై పడుతుండడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. శారాజీపేట వెళ్లే రహదారిలో పెద్ద వృక్షాలు ఎండిపోయి గాలివీచినప్పుడు కొమ్మలు విరిగి పడుతున్నాయి. దీంతో ఆ రహదారిపై ప్రయాణించేవారు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ ప్రయాణిస్తున్నారు. ఎండిపోయిన వృక్షాలను తొలగించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎప్పుడు చెట్ల కొమ్మలు విరిగిపడతాయోనని ఈ రహదారిపై భయంభయంగా రాకపోకలు సాగించాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎండిపోయిన చెట్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.



ఆలేరు పోలీస్ స్టేషన్ పక్కన ఎండిపోయిన భారీ వృక్షం



రోడ్డు పక్కన ఎండిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్టు

ఎండిన చెట్లను తొలగించాలి



ఆలేరు, కొలనుపాక ప్రధాన రహదారిపై ఉన్న ఎండిపోయిన చెట్లు ప్రమాదకరంగా ఉన్నాయి. చిన్నపాటి గాలికే చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడుతున్నాయి. ఎండిపోయిన చెట్లను తొలగించాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు.

– తునికి దశరథ, ఆలేరు

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనం పరిశీలన, మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్లు, నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, కె. సోమయ్య, బర్రె జహంగీర్, పాశం శివానంద్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ పరిధిలో గల వీరవెల్లి గ్రామానికి చెందిన సర్దారు మైసయ్య ఇటీవల మృతి చెందాడు. గురువారం మృతుడికి కుటుంబానికి పీఏసీఎస్ తరఫున రూ.30 ఆర్థికసాయాన్ని చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు తోటకూరి శంకరయ్య, వెంకట్ రెడ్డి, లక్ష్మి శంకరయ్య, సీఈఓ నర్సింహ, సత్తయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన కంబాలపల్లి లక్ష్మయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి తన తండ్రి సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన జూలూరి వెంటకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన పెద్ద కుమార్తె మహాలక్ష్మి బాల్య స్నేహితులు గురువారం రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు.

కాలువకు గండి



కాలువకు పడిన గండిని పరిశీలిస్తున్న రైతులు

వలిగొండ: వలిగొండలోని అక్కాచెల్లెళ్ల చెరువుకు తూర్పు భాగంలో తూము ద్వారా సుమారు 200 ఎకరాలకు సాగునీరు అందించే కాల్వకు గండి పండింది. కాల్వ పక్కనే ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యవసాయ భూమిని కొనుగోలు చేశాడు. ఆ భూమికి వెళ్లాలంటే కాలువ అడ్డుగా ఉందని, ఆ కాలువలో పైపులు వేసి మట్టి పోశాడు. వర్షాల కారణంగా కాలువ ద్వారా సాగు నీటి ప్రవాహం ఎక్కువగా రావడంతో కాలువకు గండి పడింది. దీంతో నీరు దారి మళ్లి చివరి పంట పొలాలకు అందడం లేదని రైతులు లక్ష్మయ్య, ఎండీ రషీద్, రాములు, మైసూర్ శంకరయ్య వాపోతున్నారు.

ప్రజలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి



భువనగిరి : రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ డిమాండ్ చేశారు. అమెరికా పర్యటనలో దేశ గౌరవాన్ని కించపరిచే విధంగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా, నాయకులు పట్నం కపిల్, నీలం రమేష్, వెంకటేష్, సంతోష్,కృష్ణచారి, నగేష్, చిట్టిప్రోలు శ్రీధర్,మహమూద్, నర్సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్ : అమెరికా పర్యటనలో రాహుల్‌గాంధీ భారతదేశ సంస్కృతీ, సాంప్రదాయాలను విమర్శిస్తూ జాతి ఐఖ్యతను దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, పట్టణ, మండల అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్య, ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, కైరంకొండ అశోక్, ఉబ్బు బుచ్చయ్య, ఊడుగు వెంకటేశం, కడవేరు పాండు, రాధారపు సత్తయ్య, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, లగ్గోని పాండు, వనం ధనుంజయ్య, మన్నె ప్రతాపరెడ్డి, నల్ల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. సాముహిక సీమంతాలు నిర్వహించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి మాటాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు స్వామి, బలరాం, విజయ్‌కుమార్, కవిత పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. వస్తాకొండూర్‌లో నిర్వహించిన పోషణ మాసోత్సవంలో సీడీపీఓ జ్యోత్స్న పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ షమీమ్, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, అంగన్‌వాడి టీచర్లు ఉప్పలమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి

వలిగొండ : ప్రతిఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని రామన్నపేట ప్రాజెక్టు స్త్రీ శిశు సంక్షేమశాఖ అదనపు సీడీపీఓ సమీరా అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసోత్సవంలో పాల్గొని మాట్లాడారు. బాలింతలు, గర్భిణులు ఐరన్ పుష్కలంగా ఉండే ఆకుకూరలు, తృణధాన్యాలు, గుడ్లు, పాలు, సీ విటమిన్ కల్గిన ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు చేసిన వివిధ రకాల పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు స్వర్ణలత, జ్యోతి, వెంకటేశ్వర్లు, జాని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ధనమ్మ, పారిజాత పాల్గొన్నారు.




ఆత్మకూరు(ఎం): ప్రతిజ్ఞ చేస్తున్న గర్భిణులు, బాలింతలు, చిన్నారులు

ఆత్మకూరు(ఎం): మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ హర్ష, జెండర్ స్పెషలిస్టు నిఖిత అన్నారు. గురువారం జిల్లా మహిళా శిశు వికాలంగుల వయోవృద్ధుల శాఖ, ఐసీడీఎస్ ప్రాజెక్టు మోత్కూరు ఆధ్వర్యంలో మండలంలోని రహీంఖాన్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసోత్సవంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వాణిశ్రీ, స్వాతి, హెచ్‌ఎం ప్రమీల, అంగన్‌వాడీ టీచర్ మంగమ్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యకు పూజలు

జిల్లా వ్యాప్తంగా గణేశ్ నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. పలు మండపాల వద్ద గురువారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మరికొన్ని చోట్ల గణనాథుడి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు.

–సాక్షి నెట్ వర్క్



యాదగిరిగుట్ట : పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే



భూదాన్‌పోచంపల్లి : శోభాయాత్రలో పాల్గొన్న టై అండ్ డై అసోసియేషన్ సభ్యులు



భూదాన్‌పోచంపల్లి : గణనాథుడి శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ఏచూరి మృతి కమ్యూనిస్టులకు తీరని లోటు

యాదగిరిగుట్ట: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు పార్టీలకు తీర ని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలుపుతు గురువారం పట్టణకేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, పేరబోయిన పెంటయ్య, గోపగాని రాజు, ఆరె పుష్ప పాల్గొన్నారు

భువనగిరిటౌన్ : సీతారాం ఏచూరి మృతి దేశ రాజకీయాలకు తీరని లోటని మాజీ సర్పంచ్‌ల పోరం రాష్ట్ర కన్వీనర్ ఆకవరం మోహన్‌రావు అన్నారు. గురవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఏచూరి మృతికి సంతాపం తెలిపారు.

దేశం గొప్ప మేధావిని కోల్పోయింది

భువనగిరిటౌన్: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీని, వామపక్ష వాదుల్లో శోక సంద్రాన్ని మిగిల్చిందని, దేశం గొప్ప మేధావిని కోల్పోయిందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం భువనగిరిలో ఏచూరి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. వీరితోపాటు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఏషాల అశోక్ నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : యూపీఏ ప్రభుత్వ హయాంలో అమలులోకి వచ్చిన ఎన్నో చట్టాల రూపకల్పనలో సీతారాం ఏచూరిది కీలకపాత్ర ఉందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మృతికి సంతాపం తెలుపుతు గురువారం పట్టణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, నర్సింహ, ఎండి.పాషా, గుంటోజు శ్రీనివాస్‌చారి, మోహన్, కరుణాకర్, లక్ష్మణ్, శ్రీశైలం, దాసు, శ్రీను, యాదయ్య పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



చౌటుప్పల్ : సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

వలిగొండ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలుపుతు గురువారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, స్వామి, గరుదాసు నర్సింహ, ధ్యానబోయిన యాదగిరి, లక్ష్మయ్య, పోలేపాక గణేశ్, బత్తుల వెంకటేశం పాల్గొన్నారు.

రామన్నపేట : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా గురువారం మండలకేంద్రంలో ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, కల్లూరి నాగేష్, నాగటి ఉపేందర్, వనం ఉపేందర్, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, బావండ్లపల్లి బాలరాజు, శానగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల మండలానికి చెందిన పలువురు నాయకులు గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో గుండు వెంకటనర్సు, దడిపల్లి ప్రభాకర్, కొంపెల్లి ముత్తమ్మ, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజ్, కొంపెల్లి గంగయ్య, సైదులు ఉన్నారు.

మోటకొండూర్: సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా గురువారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొలగాని జయరాములు, ఆంజనేయులు, రోహన్, మహేందర్, సాయి, అనిల్, పరమేష్ పాల్గొన్నారు.

బీబీనగర్: సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి మృతికి సంతాపం తెలుపుతు మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నర్సింహ్మ, చంద్రారెడ్డి, శ్రీనివాస్, హరికృష్ణ, కిరణ్‌కుమార్, అశోక్, యాదగిరి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

మోత్కూరు : హైదరాబాద్‌లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సయ్య, నోముల రమేష్, లింగంపల్లి రఘువర్ధన్, బొడ్డుపల్లి సతీష్, బాలెంల మధు, నవీన్, నల్ల నాగయ్య, పురుషోత్తం, ఆంజనేయులు, సరిత పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పేరు పెడుతామని సీఎం ప్రకటించడం హర్షణీయమని రజక వృతిదారుల సంఘం మండల కన్వీనర్ రాచకొండ రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

చేనేత కార్మికుల ఆధ్వర్యంలో..


వలిగొండ : చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని వెల్వర్తి గ్రామంలో చేనేత కార్మికుల ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వేముల భాస్కర్, సీత శంకర్, నర్సింహ, ఉప్పలయ్య, స్వామి, నాగేష్, రవ్వ స్వామి, యాదగిరి, గంజి అశోక్ పాల్గొన్నారు.



మోత్కూరు : సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బీసీ సంఘం నాయకులు

చౌటుప్పల్ : చేనేత కార్మికులకు సంబంధించిన రూ.30 కోట్ల రుణాలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయమని మాజీ ఆప్కో డైరెక్టర్ గర్దాసు బాలయ్య, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గోశిక నర్సింహ, రవి, గుర్రం నర్సింహ, గోవర్ధన్, జయశంకర్, వెంకటేశం, అంజయ్య, శ్రీశైలం, వినయ్‌కుమార్, నర్సింహులు, దాసు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

మోత్కూరు : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా సహ ప్రముఖ్ కూరాకుల వెంకన్న, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య అన్నారు. గురువారం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, చేకూరి మల్లేష్, కందుకూరి ప్రకాష్, తిరుమలేష్, జినుకల దశరథ, రాము, నిలిగొండ మత్స్యగిరి, బీసు మధు, తీగల శ్రీధర్, పురుగుల కృష్ణ, చంద్రమౌళి, నల్ల మాసిరెడ్డి, టంగుటూరి వెంకన్న, సందీప్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

రామన్నపేట : సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని గ్రామీణ నీటిసరఫరా విభాగం జిల్లా అధికారి దీన్‌దయాల్, వైద్యాధికారి అశ్వి నికుమార్ అన్నారు. గురువారం మండలంలోని పల్లివాడ గ్రామంలో ఫీవర్ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆర్వోప్లాంట్, రక్షిత మంచినీటి ట్యాంకులను పరిశీలించారు. వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఎంపీహెచ్ఏ మల్లేష్, ఎఎన్ఎం గౌసియా, నర్మద పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దీన్‌దయాల్

హిందీ భాషపై మక్కువ పెంచుకోవాలి

వలిగొండ : హిందీ భాషపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయుడు సుంకోజు భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, ఎండీ జిలాని, అలిషరీఫ్, నర్సిరెడ్డి, సయ్యద్ అలి, అమృతారెడ్డి, కృష్ణప్రసాద్, మహాలక్ష్మి, మాధవి, శేఖర్, శ్రీనివాస్, రంగరాజన్, సత్యం పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి



అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, బచ్చనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, చిలువేరు అంజయ్య, సంజీవ, శంకరయ్య, యాదయ్య, శేఖర్‌రెడ్డి, వెంకటేష్, సుధాకర్, అంజయ్య, మల్లారెడ్డి, ముత్యాలు, రాజు, యాదగిరి, సుధాకర్, గాలయ్య, రాంరెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

ఆత్మకూరు(ఎం): వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీడీఓ రాములు నాయక్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఓ బి. రమేష్ పాల్గొన్నారు.